**కథ**

# ఆఫీసర్

**వెంకట్రావు గుండె వేగం పెరిగింది. ఓ ప్రక్క భయంగా ఉంది మనసులో. మరో ప్రక్క బాధగా వుంది గుండెలో.**

**బాధ ఎందుకంటే తల్లికి సీరియస్‌గా వుందని కబురు వచ్చింది, వెళ్ళాలి. కానీ ఎలా వెళ్ళడం? బాస్ చండశాసనుడు. సెలవు ఓ పట్టాన ఇవ్వడు. కారణాలెలాంటి వైనా వదలడు. మహా మొండిమనిషి. ఉద్యోగికి ప్రాణం మీదికి వచ్చినా కూడా శల్య పరీక్షలు చేయందే ఊర్కోడు.**

అలాంటి వ్యక్తి తను చెప్పేది నమ్ముతాడా, లేదా అనే సందేహమే అతనిలోని భయాందోళనలకి కారణాలు.

అసలు ఆఫీసర్ గదిలోకి వెళ్ళాలంటేనే స్టాఫ్‌కి హడల్.

''ఇలాంటప్పుడు కూడా జంకితే ఎలా? కనీసం క్యాజువల్ లీవ్ పెట్టుకునే స్వాతంత్ర్యం కూడా లేకపోతే ఈ ఉద్యోగాలెందుకట.

తోటి ఉద్యోగులు తలో మాట అని.. సెలవడగమని వెన్నుతట్టి వెంకట్రావుని ప్రోత్సహించారు.

బిక్కు బిక్కుమంటూనే స్ప్రింగ్ డోర్ తోసుకుని గదిలోకి అడుగుపెట్టాడు. హెడ్డాఫీసర్ గదిలోకి వెళ్ళి, చేతులు కట్టుకుని నిలబడ్డ స్టూడెంట్‌లా వినయంగా ఆఫీసర్ ముందు నిలబడ్డాడు. ఆ సమయంలో వెంకట్రావు అమాయకంగా పెట్టిన ఫేసు చూసి ఎవరైనా జాలిపడాల్సిందే.

చెక్ చేస్తోన్న ఫైల్లోంచి తలెత్తకుండానే కళ్ళద్దాల్లోంచి కళ్ళెత్తి చూస్తూ 'ఏమిటన్నట్లు' చూపు విసిరాడు బాస్.

వెంకట్రావుకి దడ పోలేదింకా. గుండె చిక్కబట్టుకొని ఎలాగోలా గొంతు విప్పాడు.

''స..స్సార్.. లీవ్ కావాలి!'' అడిగాడు భయం భయంగా.

''ఓ పదిరోజులు సరిపోతుందా?'' అడిగాడు ఆఫీసర్ ఆంజనేయులు చాలా సింపుల్‌గా.

అయితే వెంకట్రావుకి మాత్రం ఆంజనేయులు మాటలు మరోలా చెవినపడ్డాయి. అందుకని బోల్డాశ్చర్యపోయాడు.

ఎందుకంటే ''ఓ పది నిముషాలు సరిపోతుందా?'' అన్నట్టుగా విన్పించింది.

అలాగే అని ఉంటాడు మహానుభావుడు మరి ఆంజనేయులేంటీ, పదిరోజులు సెలవివ్వడమేంటి? ఎనిమిదవ వింత కాకపోతే అనుకున్నాడు అమాయకంగా. తప్పితే వ్యంగ్యార్థాన్ని గుర్తించలేకపోయాడు. అందుకని వెంకట్రావు వెంటనే బదులివ్వలేదు.

''ఏం మాట్లాడవేం?'' రెట్టించాడు బాస్.

''అదీ..అదీ..'' అంటూ నసిగాడు ఏమనాలో తోచక, చేతులు గిల్లుకుంటూ.

''నేనన్నది నిజమే! ఇది కలేం కాదు. పదిరోజులు సెలవు సరిపోతుందా అనడిగాను'' అన్నాడు ఆంజనేయులు కళ్ళద్దాల్లోంచి తొంగి చూస్తూనే. నీ మనసులోని సంశయం అదేగా అన్నట్లు.

వెంకట్రావు గుండె ఆగిపోయేదే ఆ ఆనందం తట్టుకోలేక. పాపం కంట్రోల్ చేసుకున్నాడు.

''మీదెంత వెన్నలాంటి మనసు సార్. ఇన్నాళ్ళూ అనవసరంగా అపార్థం చేసుకున్నాం మిమ్మల్ని'' అన్నాడు ఆర్ద్రత నిండిన గొంతుకతో కృతజ్ఞతని కురిపిస్తూ.

'బహుశా ఆఫీసులో ఎవరో మా అమ్మ సీరియస్‌గా ఉందన్న విషయాన్ని ఈయన చెవిలో వేసుంటారు. సాక్షాత్తూ కన్నతల్లి సీరియస్ అంటే విడవక తప్పదు కదా. అందుకే మహానుభావుడు అడగకుండానే లీవ్ శాంక్షన్ చేసుంటాడు' అని అనుకున్నాడు.

అతని ఆలోచనల్ని చెల్లాచెదురు చేస్తూ ''షటప్'' అనే కేక ఆ గదిని ప్రతిధ్వనింపచేసింది. వెంకట్రావు చెవికేమో సింహగర్జనలా వినపడింది.

ఊహించని ఆ అరుపునకు మరింత బిక్కచచ్చిపోయాడు.

''మా అమ్మకి సీరియస్‌గా వుంది సార్'' బావిలోంచి వచ్చినట్టుంది అతని గొంతు.

తల పంకిస్తూ ''ఎక్కడ ఉంటారు మీ అమ్మగారు?'' అని అడిగాడు.

''పల్లెటూర్లో''

''ఇక్కడినుండి ఎంతదూరం?''

''ఇరవై, ఇరవై ఐదు కిలోమీటర్లు ఉంటుంది''

''అంటే.. పల్లెరోడ్లు కనుక మహా అయితే ఓ గంట ప్రయాణం అన్నమాట''

''అంతే సార్''

''మరింకేం. ఎప్పుడంటే అప్పుడు వెళ్ళొచ్చు.''

బదులేం మాట్లాడక నీళ్ళు నమిలాడు.

''మీ అమ్మగారికి వైద్యం అందుతోందా?'' అడిగాడు మళ్ళీ.

''అందుతోంది సార్. మా ఆవిడ కూడా అక్కడే వుందిప్పుడు''

''ఇంకేం. నువ్విప్పుడు వెళ్ళి అక్కడ చేసేదేముంది?''

'మనిషి సీరియస్‌గా వుందంటే అక్కడికి వెళ్ళి నువ్వేం చేస్తావంటాడేంటీ?' అనుకున్నాడు.

''చూడవయ్యా! ఓ గంట ప్రయాణం చేసి వెళ్తే మీ ఊరు వస్తుందన్నావ్! మా ఊరెంత దూరమో తెల్సుగా? ఓ రోజంతా ప్రయాణం. రెండు బస్సులు మారాలి. పైగా నాకూ ఉన్నార్లే తల్లీ తండ్రీ. వాళ్ళు కూడా వృద్ధులు. వ్యాధిగ్రస్తులే మరి. అయినా ఇప్పుడంతగా బెంబేలెత్తిపోవాల్సింది, సెలవు పెట్టాల్సిందీ ఏమీలేదు. ఒకవేళ మళ్ళీ ఏదైనా కబురు అందిందనుకో.. ఓ గంటలో వెళ్ళిపోతావు. అంతే. సో! యుకెన్ గో..'' అన్నాడు కరాఖండిగా.


'ఏతా వాతా తేలిందేంటీ? నో పర్మిషన్! వీడి దుంపతెగ- తల్లి చావుబతుకుల్లో ఉందంటే తనయుడు దగ్గర ఉండక్కర్లా? వీడేం మనిషి బండమనిషి' కసితీరా తిట్టుకుంటూ నిశ్శబ్దంగా వెనుతిరిగాడు.

అలా బాస్ రూమునుండి బయటపడ్డ మరుక్షణం, స్టాఫ్ అందరి చూపులూ జాలిగా అతన్ని చుట్టుముట్టాయి. తోటకూరలా వాడిపోయిన ముఖాన్ని వేలాడేసుకుంటూ వచ్చి వాళ్ళ చెంత చేరిపోయాడతను.

వెంకట్రావు వాలకం చూస్తేనే సీన్ అర్థమైంది వాళ్ళకి.

''వీడేం ఆఫీసరండీ బాబూ! తల్లికి సీరియస్‌గా ఉంటే కూడా వదిలి పెట్టట్లేదు'' టకటకమనే చప్పుడాపి పటపట పళ్ళు కొరికాడు రమేష్.

''ఇదేం నియంతృత్వమండీ.. తెలంగాణా దొరల్లాగ! వీడికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది'' ఫైల్లోంచి తలెత్తిన క్లర్క్ సుబ్రహ్మణ్యం గొణిగాడు.



''బాధపడకు వెంకట్రావు, వీడ వీడి తల్లికి తద్దినం పెట్టేరోజు త్వరలోనే వస్తుం చూడు. అప్పుడు ఆ బాధేంటో అనుభవంలో వచ్చి తీరుతుంది. ఈరోజు మంగళవారం, ంగళప్రదం. గణేశుడి పూజ చేసి మరీ ఆఫీసుకి చ్చాను. నా మాట ఊరికే పోదు'' అంటూ వాళ దర్లోకీ సీనియర్ ఆయిన సూపరింటెండెంట్ థాన్లుగారు ఓదార్చారు.

''ఏదైతే అది అయ్యింది. లీవ్ ర్ మొహాన కొట్టి వెళ్ళకపోయారా?'' జూనియ అసిస్టెంట్ నిర్మల అక్కసుగా అంది.

''వాడి స్వంత ఊరు ఎక్కడో ఆరు వందల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంటికీ బంధువులకీ దూరంగా ఉన్నవాడికి పనులేముంటాయని? అందుకని చచ్చినట్టు ఆఫీసుకొస్తుంటాడు. మనకి అలా కుదర్దే. అడపా తడపా పనులు తగుల్తాయి. చుట్టాలనీ, ఫంక్షన్స్ అనీ సెలవు అవసరమవుతుంది. వీడు ట్రాన్స్‌ఫర్ అయి వెళితేగానీ, మన ఆఫీసుకి పట్టిన గ్రహణం వీడేలా లేదు'' కంప్యూటర్ ఆపరేట్ చేయడం ఆపి, వాపోయాడు శీను.

**ఎనుగంటి వేణుగోపాల్**

వాళ్ళందరి సానుభూతి మాటల్ని మౌనంగా విని వెళ్ళి తన సీట్లో చతికిలపడ్డాడు వెంకట్రావు.

★ ★ ★

పన్నెండవుతుండగా హడావుడిగా ఆఫీసుకి వచ్చాడు వెంకట్రావు. ఆదరా బాదరాగా ఆఫీసర్ గదిలోకి అడుగుపెట్టాడు.

అతడంత ఆలస్యంగా వచ్చి కంటబడడం చిర్రెత్తించింది ఆఫీసర్ ఆంజనేయులుకి.

టమోటాలా ఎర్రబడిన ఆఫీసర్ మొహం చూస్తూనే, ''టైమ్‌కే ఆఫీసుకి బయల్దేరానండి.. మధ్యలో..'' సంజాయిషీ ఇవ్వబోయాడు.

అతని మాట పూర్తికాకుండానే విరుచుకుపడ్డాడాయన.

''కహానీలు చెప్పకు. టైమ్‌కి రావడం కుదరదు. ఎప్పుడుపడితే అప్పుడు సెలవులు ఇస్తుండాలి. పనేమో సకాలానికి పూర్తిచేయడం రాదు. ఫస్ట్‌తారీఖు క్యాలెండర్లో కనబడగానే జీతం మాత్రం చేతిలో పడాలి'' దండకంతో ఊగిపోయాడు.

''అది కాదండీ..'' మధ్యలో కల్పించుకుంటూ విషయం చెప్పబోయాడు.

ససేమిరా విన్పించుకోలేదాయన. ముఖాన్ని ఉబ్బించేసి చిటపటలాడసాగాడు.

''వినను. విననుగాక విననయ్యా. అయిదో

పదో నిమిషాలంటే ఎగ్జెంప్షన్ ఇవ ్చు). పావో అర గంటో అంటే అడ్జస్ట్ అవ్వచ్చు ఏకంగా రెండు గంటలు లేట్గుగా రావడం.. పైగా ంజాయిషీ..''

మౌనం వహించాడు వెంకట్రా ).

చిర్రుబుర్రులాడుతూనే ఉన్న ాయన.

''సెలవు కావాలని లెటర్ లే , లేటుగా వస్తా నని పర్మిషన్ తీసుకోలేదు. ఈ ండు కారణాల వలన హాఫ్ డే శాలరీ కట్. మ ్నింగ్ అబ్సెంట్ వేస్తున్నాను'' అంటూనే చేతిల పెన్ తీసుకు న్నాడు.

అది విని కంగారుపడ్డాడు వెం ్టావు.

''సర్ ప్లీజ్! అంతపని చేయక డి. శాలరీ కట్ అంటే మెమో ఇష్యూ చేస్తారు. మెమో ఇష్యూ అయితే సర్వీస్ బుక్‌లో ఎంట ్వుతుంది. నా సర్వీస్ కెరీర్‌కి అది మచ్చవుతుం సార్'' దీనంగా అభ్యర్థించాడు.

''మీలాంటివాళ్ళకి తె ్రావాలయ్యా. హక్కుల కోసం పోరాడుతారు ్యూనియన్లుగా మారి. బాధ్యతల్నేమో విస్మరిస్తా బాధ్యతారహి తంగా ప్రవర్తిస్తారు. అలాంటివి ్సర్దుండాలంటే ఇలాంటి బ్రేకులుండాలి మరి'' ్బగబా రిజిస్టర్ ఓపెన్ చేశాడు.

''సర్. మరొకసారి ఇలా ఆ ్యంగా ఆఫీసుకి రానని హామీ ఇస్తున్నాను. క్షమించ డి సార్. ప్రమో షన్ లిస్ట్‌లో వున్నాను. బ్యాడ్ ె ్మార్క్ అవుతుంది సార్. ప్రమోషన్‌ని వెయిటిం ్లో పెడ్తారు'' స్కూలు విద్యార్థి బ్రతిమిలాడుత ్నట్లు అర్థించా డతను.

విన్పించుకోనట్లే నిర్లక్ష్యంగా అబ్సెంట్ పడే శాడు.

బెంబేలెత్తిపోయిన వెంకట్రా చేసేదేం లేక అక్కడినుండి నిష్క్రమించాడు ్నంగా.

*** * ***

'ట్రింగు'మని ఫోన్ మ్రోగట ్తో ఫైల్లోంచి తలెత్తి రిసీవర్‌ని చేతిలోకి తీసుక ్నాడు ఆంజనే యులు.

అవతలి వైపునుండి భా చెప్పిన న్యూస్ విని స్టన్ అయి యాడు. క్షణకాలం పాట శూన్యంగా అయిపోయిందత మనసు.

ఫోన్ పెట్టేసి అవధాన్లుగారిని గ లోకి పిలిపించాడు. ఆఫీస్ చా ఆయనకి అప్పగించి ఆదుర్దాగా క లాడక్కడినుండి.

విషయం క్షణంలో ఆఫీసం స్ప్రెడ్ అయ్యింది. అందర్లోనూ గుసగుసలు మొదలయ్యాయి.

*** * ***

సాయంత్రం మూడు గంటలవుతుండగా ఆఫీ సుకి వచ్చాడు ఆంజనేయులు. వెంకట్రావుని తన గదిలోకి పిలిపించాడు.

''కూర్చోండి. మీతో ఒక విషయం మాట్లా డాలి'' తొలిసారిగా సబార్డినేట్‌కి కుర్చీ ఆఫర్ చేశాడు.

''ఫర్లేదు. చెప్పండి సార్'' వినయంగా అన్నాడు వెంకట్రావు కూర్చోకుండానే.

లోపల మాత్రం గుండె దడగానే వుంది. మళ్ళీ ఏం చెప్పి విరుచుకు పడతాడోనని.

''ఉదయం మీరు ఆఫీసుకి వస్తుండగా యాక్సి డెంట్‌కి గురైన ఆటోలోని ఇద్దరు వ్యక్తుల్ని హాస్పి టల్‌లో చేర్చారట'' అడుగుతున్నాడతను.

ఫ్రీగా ఊపిరి పీల్చుకుంటూ ''అవునండీ'' అన్నాడు.

''యాక్సిడెంట్‌కి గురైన వారిలో ఆటోడ్రైవర్ కాక మరొక వ్యక్తి ఉన్నారు. ఆయనెవరో తెలుసా?'' అడిగాడు.

''తెలుసండీ. మీ నాన్నగారు''

అదిరిపడ్డాడు ఆంజనేయులు.


''మా నాన్నగారని తెలుసా?'' ఆశ్చర్యపో యాడు.

''అవునండీ. ఆయన మీనాన్నగారనే విషయం... హాస్పిటల్‌లో జాయిన్ చేసి అడ్రస్ కోసం వెతికితే తెలిసింది. మేడమ్‌కి ఫోన్ చేసి కబు రందించి ఆఫీసుకి వచ్చాను''

''నాన్నగారు ఊరినుండి వస్తూ బస్సు దిగి ఆటోలో వస్తుంటే ఈ దారుణం..'' చెబుతోంటే కంఠం పూడుకొనిపోయింది.

మౌనం వహించాడు వెంకట్రావు.

''మీ సహకారంతో వైద్యసదుపాయం తొంద రగా లభించడం వలన ప్రాణాపాయం నుండి బయట పడగలిగాడాయన. థాంక్స్ వెంకట్రావు గారూ!''




బాస్ కళ్ళల్లో తడి. గొంతులో కృతజ్ఞత విస్తుపోయాడు వెంకట్రావు.

ఆశ్చర్యం నుండి తేరుకుంటూ అన్నాడు ''ఆ స్థానంలో ఎవరున్నా ఆ పని చేసేవాడిని. ఎందుకంటే ఆపద సమయంలో తోటివారిని ఆదు కోవడం కనీస ధర్మం కాబట్టి''

ఉలిక్కిపడ్డాడు ఆంజనేయులు. తనకి తా పాతాళంలోకి కుచించుకుపోయిన ఫీలింగ్.

కొన్ని క్షణాలు వాళ్ళమధ్య నిశ్శబ్దంగా దొ ్లి యాక ఆంజనేయులు గొంతు విప్పాడు.

''ఆఫీసర్ అంటే స్టాఫ్ అందర్నీ హడలెత్తిం చండశాసనుడనే భ్రమలో ఉన్నాను. కానీ ఆఫీ స్టాఫ్ అంతా కుటుంబ సభ్యుల్లాంటివారని, ఆ సర్ అందరికీ ఆసరాగా ఉండేవాడని ఇపుడిప్పు అర్థం చేసుకుంటున్నాను. ఉద్యోగులం అయి మనమూ మనుష్యులమే. మనకీ ఇబ్బందులు టాయి. ఎన్నో అవసరాలుంటాయి. ఈ సత్యా తెలుసుకోకుండా బాస్‌సనే అహంతో మీమీద అ కారం చెలాయించాను. నా తప్పు నాకు అవగత య్యింది. ఒకరకంగా ఇన్నాళ్ళూ మిమ్మల్ని టార్చ చేశాను. కానీ మనసులోని మాలిన్యం కడిగేసుక న్నవాడిలా నిజమైన టార్చర్‌ని ఇప్పుడు నేను అను భవిస్తున్నాను. మీ అమ్మగారు చావుబతుకుల్ల వున్నారంటే కనీసం లీవ్ కూడా శాంక్షన్ చేయ లేదు. కానీ ఎవరో తెలీని మా నాన్నగారిని చావుబ తుకుల నుండి కాపాడారు. మీ మానవత్వ వి వలు నా జీవనశైలికి సరికొత్త భాష్యం చెప్పాయి.''

అది అతడి గొంతు సవ్వడి కాదు, గుండె సడి స్పష్టంగా తెలుస్తోంది వెంకట్రావుకి, వింటుండిపో యాడు.

''ఒక వారం రోజులు మీకు లీవ్ శాంక్షన్ చేస న్నాను. మా నాన్నని రక్షించారన్న కృతజ్ఞతతో కాదు, నా అంతరంగ మార్పుకి నిదర్శనంగా మీ ఉపకారం చేస్తున్నాను. అలాగే మీ ప్రమోష త్వరగా వచ్చేట్లు హెడ్డాఫీసుకి రికమెండ్ చేస్తాను మీకే కాదు ఇకనుండి మన స్టా అందరి సాధక బాధకాల్ని స్వయంగా అడిగి తెల్సుకుంటాను. నా పరిధిల జరిగే నావంతు సహాయాన్ని అంద స్తాను. మానవత్వమున్న వ్యక్తిగా, ప అందరి మధ్యన, ఒక మంచి మిత్రు డిగా మెలుగుతాను. మీలో ఒకడి కలిసిపోతాను''

ఆఫీసర్‌లోని మార్పుకి ఆశ్చర్యా కితుడవుతూ వెంకట్రావు కదిలాడ క్కడి నుండి.

*